క్లుప్తంగా

సచివాలయాల్లో స్పందన నిర్వహించాలి



రికార్డులను తనిఖీ చేస్తున్న డీడీ శ్యామల

సి.బెళగల్: మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రతిరోజు స్పందన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల ఆదేశించారు. బుధవారం సి.బెళగల్, సంగాల గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సచివాలయాల ద్వారా అందుతున్న సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే స్పందన కార్యక్రమంలో వినతులు ఇవ్వాలని సూచించారు. ఆమె వెంట ఈఓఆర్డీ సందీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ ఉన్నారు.

ముడుమాల విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని పావనితో హెచ్ఎం మాబున్నీ

సి.బెళగల్: మండల పరిధిలోని ముడుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పావని ఖోఖో పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మాబున్నీ తెలిపారు. బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పావనిని, పీఈటీ చక్రపాణిని గ్రామస్తులతో కలిసి హెచ్ఎం అభినందించారు. ఈనెల 20, 21, 22 తేదీలలో చిత్తూరు జిల్లా యాదమరిలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొననున్నట్లు హెచ్ఎం తెలిపారు.

ఎస్ఈఏఎస్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎంఈఓ సుబ్రహ్మణ్యం

పాణ్యం: మండల కేంద్రమైన పాణ్యంలోని ఎంఆర్సీ భవనంలో బుధవారం ఎస్ఈఏఎస్(స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే)పై ఎంఈఓలు కోటయ్య, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే 2023గాను నవంబర్ 3వ తేదీన పాణ్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 40మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ ద్వారా 38పాఠశాలలో 3,6, 9తరగతుల్లో అసెస్మెంట్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ రాజశేఖర్, డీటీపీ శేషు పాల్గొన్నారు.

30 నుంచి ప్రజా రక్షణ భేరీ యాత్ర

కర్నూలు(సెంట్రల్): రాష్ట్ర సమగ్రాభివృద్ధి కో సం నిధులు కేటాయించాని కోరుతూ ఈనెల 30 నుంచి ప్రజా రక్షణ భేరీ యాత్ర ఆదోనిలో ప్రారంభిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ తెలిపారు. బుధవారం లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పార్టీ ఓల్డ్ సిటీ నగర విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. యాత్రలో ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజలకు వివరిస్తామన్నారు. అలాగే జిల్లా సమగ్రాభివృద్ధి కో సం రూ.10 వేల కోట్లు కేటాయించాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు విజయ్,ఎండీ షరీఫ్, అబ్దుల్లా, రామకృష్ణ, రాజగోపాల్, సుబ్బయ్య, పార్వతయ్య పాల్గొన్నారు.

సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన

కర్నూలు(హాస్పిటల్): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ఇందుకు అనుగుణంగా సేవలందించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్ వైద్యసిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన డాక్టర్స్ కాలనీలోని యూపీహెచ్‌సీ పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. హెల్ప్‌డెస్క్, కేస్ షీట్స్, ల్యాబ్ పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ కౌంటర్లు, మందుల కౌంటర్లు, స్పాట్ సర్వే కౌంటర్‌లను పరిశీలించారు. అవసరమైన వారికి ఉన్నత వైద్యసేవల కోసం రెఫర్ చేయాలని సూచించారు. అనంతరం ఇల్లూరు నగర్ యూపీహెచ్‌సీ పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లో జరుగుతున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. పలువురు తల్లులతో మాట్లాడి వారి పిల్లలకు టీకాలు వేశారు. గర్భిణులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు.

డిగ్రీ ఇన్‌స్టెంట్ పరీక్ష ఫలితాలు విడుదల

కర్నూలు(న్యూసిటీ): రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఇన్‌స్టెంట్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయని ఉపకులపతి ఆచార్య ఎ.ఆనందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ సెమిస్టర్‌లో 291 మంది విద్యార్థులకు గా నూ 283, ఆరో సెమిస్టర్‌లో 273 మంది విద్యార్థులకు గానూ 268 మంది విద్యార్థులు పాసయ్యారన్నారు. ఫలితాల కోసం https://-rayalaseema university.ac.in లో చూడాలని విద్యార్థులకు సూచించారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోండి

- ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్

కర్నూలు సిటీ: వైద్య శిబిరాలను వినియోగించుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ సూచించారు. కోవిడ్ తరువాత చిన్న వయస్సులోనే పలువురు గుండె నొప్పితో మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందే పరీక్షలు చేయించుకుని వైద్యం తీసుకుంటే అలాంటి మరణం నుంచి బయట పడవచ్చన్నారు. బుధవారం కర్నూలు మండల పరిధిలోని పసుపలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. రోగుల రిపోర్టులను పరిశీలించి, వారి పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రెఫర్ చేయాలని డాక్టర్లకు సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. బీడీ, సిగరేట్, మద్యం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, 25 ఏళ్ల వయస్సు నిండిన యువకులందరు 6 నెలలకోసారి ఈసీజీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ నెహిమియా, మండల అధ్యక్షులు మహబూబ్‌బాషా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు తదితరులు పాల్గొన్నారు.



రిపోర్ట్‌ను పరిశీలించి రోగి వివరాలు డాక్టర్‌ను అడిగితెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధాకర్

సంగాలలో ..

సి.బెళగల్: మండలంలోని సంగాల గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు శ్రావణి, రంజిత్ నాయక్, ప్రసన్నకుమారి, సంపత్ హాజరై దాదాపు 300 మందికి ఈసీజీ, కంటి, రక్త, బీపీ, షుగర్ తదితర 11 రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యం, మందులు, కళ్లద్దాలు అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేసి గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సందీప్, సి.బెళగల్ పీహెచ్‌సీ డాక్టర్ మిధున్‌రెడ్డి, సర్పంచ్ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

వర్కూరులో..

కోడుమూరు రూరల్: మండలంలోని వర్కూరు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ సందర్శించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. డాక్టర్లు దాదాపు 400 మందికి వైద్య సేవలు అందించారు. 55 మందికి ఈసీజీ తీశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ ప్రభాకర్, స్థానిక నేతలు అయ్యప్ప, పాపిరెడ్డి, రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధు, సుంకన్న, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, వలంటీర్లు పాల్గొన్నారు.



వర్కూరులో వృద్ధుడికి అద్దాలు సరిచేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్



సంగాలలో వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మిధున్‌రెడ్డి

ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

గడివేముల: ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని నంద్యాల జిల్లా అంబుడ్స్‌మన్ అధికారి సురేంద్రకుమార్ సూచించారు. మండల పరిధిలోని కొర్రపోలూరు, సోమాపురం గ్రామాల్లోని ఉద్యానవన తోటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన పంటలసాగుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొక్కలు కొనుగోలు, నెలవారీ నిర్వహణకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. తోటల యాజమాన్యంలో ఎదురవుతున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. రైతులు, ప్రజలకు అవసరమైన పనులను గుర్తించాలని అధికారులను సూచించారు. అనంతరం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఏపీఎం వెంకటరాముడు, ఈసీ, టీఏలు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



కొర్రపోలూరులో నిమ్మతోటను పరిశీలిస్తున్న సురేంద్రకుమార్

నేడు కరిమద్దెలలో ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్

గడివేముల: మండల పరిధిలోని కరిమద్దెల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, డాక్టర్ మొల్లా జబీన్ తెలిపారు. ఇప్పటికే సచివాలయ పరిధిలోని కుటుంబాలకు ఇంటి వద్దకు వైద్య సిబ్బంది వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన పరీక్షల నిమత్తం టోకెన్లను అందజేసినట్లు చెప్పారు. ఈ మేరకు గ్రామంలోనే నిర్వహించే హెల్త్ క్యాంప్‌లో వైద్యనిపుణులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు అందజేస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు నెరవాడలో హెల్త్ క్యాంప్

పాణ్యం: మండల పరిధిలోని నెరవాడ గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మద్దూరు పీహెచ్‌సీ డాక్టర్ సునీతా బుధవారం తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు. వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

గూడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా వివరించాలన్నారు. ఎన్నికల హామీలన్నీ నెరవేర్చిన విషయాన్ని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ముఖ్యమంత్రి కావాలనే విషయాన్ని ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎస్ అస్లామ్, బోయ లక్ష్మన్న, మండల, పట్టణ సచివాలయ కన్వీనర్‌లు చనుగొండ్ల మహేశ్వరరెడ్డి, ఎల్.వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు జె.ఆబేల్, నాయకులు పత్తి రంగడు, ఎస్ఏ జిలానీ, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

ఆదాయం పెంపునకు కృషి చేయండి

సి.బెళగల్: ప్రాథమిక వ్యవసాయ ఉత్పత్తిదారుల ఆదాయ విలువను పెంచేందుకు సంఘం సభ్యులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో వైకేపీ ఏపీఎం వెంకటస్వామి ప్రాథమిక వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు ఆదాయ విలువ పెంపుపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మాట్లాడుతూ సంఘం సభ్యులు మెరుగైన ఉత్పత్తి పద్ధతులను అవలంబించడం, కలిసికట్టుగా వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు, మందులను, సామగ్రిని కొనుగోలు చేసుకోవడంతో ఆదాయం పెంచుకోవచ్చన్నారు. ఏపీఎం మాట్లాడుతూ జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) పథకంలో భాగంగా చిన్న, సన్నకారు రైతులను ప్రాథమిక వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటు చేసి వారికి వ్యవసాయ అనుబంధ రంగాల్లో విలువ పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.



ప్రాథమిక ఉత్పత్తిదారులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: ప్రజా సమస్యల పరిష్కారమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రజలను నేరుగా కలుసుకుని సమస్యలు పరిష్కరించేందుకు మీ ముందుకు వచ్చామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. అర్హతే ప్రామాణికంగా పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. మండల పరిధిలోని తొగర్చేడు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే కాటసాని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసులుగౌడ్, ఎంపీడీఓ దస్తగిరి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తతంగా పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాలు పొందపరిచిన బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. బుక్‌లెట్‌లోని వివరాల మేరకు సంక్షేమ పథకాలు వర్తించాయా.. లేదా అని లబ్ధిదారులను కాటసాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నారని, పేదలందరికీ సంక్షేమ పథకాలను నేరుగా అందజేస్తూ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సీఎం ... విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రూ. కోట్లు ఖర్చు చేస్తున్నారని వివరించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సదర్బంగా ఎమ్మెల్యే కాటసాని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు కాచిరెడ్డి చంద్రమౌళేశ్వరరెడ్డి, శిరిగిరి రామసుబ్బారెడ్డి, రాగిమాన్ రామక్రిష్టారెడ్డి, తిమ్మయ్య, మాధన్, నాగేంద్ర, మండల కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, పాలెం చంద్రశేఖర్‌రెడ్డి, రాజన్న, ప్రతాప్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్, బిజ్జల క్రిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొగర్చేడులో సచివాలయం ఏర్పాటుకు కృషి

అధికారులు, నాయకులతో కలిసి తొగర్చేడులో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కాటసానికి గ్రామస్తులు వివిధ సమస్యలు విన్నవించారు. తమ గ్రామానికి సంబంధించి సచివాలయం నెరవాడలో ఉన్నందున ప్రతి చిన్న సమస్యకు అక్కడికి వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, తమ గ్రామంలోనే సచివాలయం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విన్నవించగా స్పందించిన కాటసాని సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అవసరమైతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమస్యను వివరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

తొగర్చేడు గ్రామంలోని రెడ్డిసుబ్బారెడ్డి కాలనీ, పుసులూరు అభయాంజినేయస్వామి ఎదరుగా ఉన కాలనీ వాసులు మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. అంతర్గత రోడ్లు, సురక్షిత మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల విన్నపం మేరకు తొగర్చేడు గ్రామం ముందు ఉన్న కుందూ నది వెంట రక్షణ గోడ నిర్మించేందుకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని హామీ ఇచ్చారు.

చేపల వినియోగాన్ని పెంచుదాం

కర్నూలు(అగ్రికల్చర్): చేపల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. గాయత్రీ ఎస్టేట్ మెయిన్ రోడ్డుపై ఫిష్ ఆంధ్ర లబ్ధిదారు ఎం.రేణుక ఏర్పాటు చేసిన ఫిష్ సూపర్ రెస్టారెంట్‌ను ఎంపీ డాక్టర్ ఎస్.సంజీవ్‌కుమార్, జేసీ నారపురెడ్డి మౌర్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డితో కలిసి ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 60 శాతం సబ్సిడీతో మత్స్యశాఖ రేణుకకు ఫిష్ సూపర్ రెస్టారెంట్‌ను మంజూరు చేసిందన్నారు. అలాగే ఇప్పటికే జిల్లాలోఫిష్ ఆంధ్ర కింద 65 రిటైల్ వెండింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. గాయత్రీ ఎస్టేట్ సూపర్ రెస్టారెంట్ మాదిరిగానే త్వరలో వెల్దుర్తిలో ప్రారంభిస్తామన్నారు. నన్నూరు టోల్‌ప్లాజా, ఎమ్మిగనూరుల్లో రూ.50 లక్షల యూనిట్ కాస్ట్ తో ఫిష్ లాంజ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపా రు. రెస్టారెంట్‌లో పరిశుభ్రత, చేపల వంటకాలలో నాణ్యత పాటించాలని, నిర్వాహకురాలికి సూచించారు. ఎంపీ డాక్టర్ సంజీవకుమార్ మాట్లాడుతూ చేపలు ఆరోగ్యానికి మంచివన్నారు. పలు రకాల పోషకాలు ఉంటాయని, డయబటీస్ రోగులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు కూడా ఆహారంగా తీసుకోవచ్చన్నారు.కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ ఉప సంచాలకులు శ్యామల, కార్పొరేటర్లు సత్యనారాయణమ్మ, పద్మలత, మెప్మా పీడీ నాగశివలీల, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారపేట బ్రాంచ్ మేనేజర్ ఇంద్రాణి పాల్గొన్నారు.



ఫిష్ సూపర్ రెస్టారెంట్ ప్రారంభిస్తున్న కలెక్టర్ సృజన





అన్నపూర్ణ దేవిగా అమ్మవారు,గూడూరులో లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం



కోడుమూరులో మహాలక్ష్మి అలంకరణలో శ్రీవల్లెలాంబదేవి

మహాలక్ష్మీ నమోస్తుతే..

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాలుగవ రోజు నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మవారి ఆలయాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

సి.బెళగల్: మండల కేంద్రంలోని ఈశ్వరాలయంలో కొలువైన అమ్మవారు నాలుగవ రోజు మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలతో పాటు పంచామృతాభిషేకం నిర్వహించారు. పల్‌దొడ్డి గ్రామంలోని మారెమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతిష్ఠించుకున్న దుర్గామాతకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

లలితా త్రిపుర సుందరి దేవీగా..

గూడూరు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజున బుధవారం అంబాభవానీ మాత భక్తులకు లలితా త్రిపుర దేవీ అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలో నవ రాత్రి సందర్భంగా ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అంబాభవానీ మాత, రాజరాజేశ్వరీ మాత, భువనేశ్వరీ మాత, చౌడేశ్వరీ ఆలయాలు విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్నాయి.

కోడుమూరులో..

కోడుమూరు రూరల్: దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో కన్యకాపరమేశ్వరీ, చౌడేశ్వరీ దేవి, కాళికామాతా, రాములమ్మ, తులజా భవాని, అంబా భవాని లలితా త్రిపుర సుందరిగా దర్శనమివ్వగా, మహాలక్ష్మి అలంకరణలో వల్లెలాంబదేవి దర్శనమివ్వడంతో ప్రజలు విశేష పూజలు నిర్వహించారు. వల్లెలాంబదేవి ఆలయంలో మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారికి బుధవారం రాత్రి ప్రజలు ప్రత్యేక పూజలను నిర్వహించి పల్లకీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

పాణ్యం: దేవి శరన్నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని అమ్మవారు బుధవారం ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శమిచ్చారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు అన్నపూర్ణదేవిగా కొలువుదీరారు. అదేవిధంగా శ్రీ కాన్యక పరమేశ్వరి ఆయలంలో వెలసిన అమ్మవారు ధనలక్ష్మీగా, రైల్వే గేటు వద్ద వెలసిన అమ్మవారు అష్టలక్ష్మీదేవిగా భక్తులకు దర్శమిచ్చారు.



సి.బెళగల్‌లో మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు



అష్టలక్ష్మీ దేవిగా అమ్మవారు

బాలత్రిపుర సుందరీ అలంకరణలో వాసవీమాత

గడివేముల: దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం గడివేముల వాసవీకన్యకా పరమేశ్వరీ ఆలయంలోని అమ్మవారు బాలత్రిపుర సుందరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సత్యనాయణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గడివేముల వాసవీకన్యకా పరమేశ్వరీ ఆలయంలో బాలత్రిపుర సుందరీ అలంకరణలో అమ్మవారు